epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 160 | మంగళవారం | 19.11.2024

# వెల్ కమ్ టూ.. రేవంత్

## ఓరుగల్లుకు నవోదయం



- రెండో రాజధానిగా అభివృద్ధికి శ్రీకారం
- వరం'ఘల్లు' వేదికగా ప్రజాపాలన విజయోత్సవం
- వరాలు కురిపించనున్న డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి

2లో..

ఓరుగల్లు కాకతీయుల గడ్డ.. వీరుల అడ్డా.. అలాంటి అడ్డాపై కాంగ్రెస్ ప్రజాపాలనకు విజయోత్సవానికి వేదిక కానుంది. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదిన ఈ గడ్డకు కాంగ్రెస్ పాలకులు ప్రత్యేక స్థానం కల్పించేందుకు కంకనబద్దులు అయ్యారు. ఆ దిశగానే అడుగులు వేస్తున్నట్టు స్పష్టం అవుతోంది. ఈ క్రమంలోనే తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక కాళోజీ కళాక్షేత్రం ప్రజలకి అంకితం చేసేందుకు.. భద్రకాళి పాదాలకు నిత్యాభిషేకం చేసే చెరువు పరిసరాలకు కొత్త అందాలు దిద్దేందుకు.. వచ్చే అర్థ శతాబ్ది అవసరాలకు సరిపడేలా మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టేందుకు.. త్రినగరికి కంఠ హారంలా ఇన్నర్ రింగ్ రోడ్డు.. మహా నగరాలను దగ్గర చేసేలా రెక్కలు విప్పుకొనున్న లోహ విహంగాల అడ్డాగా మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేసేందుకు.. నవ్య పట్టణానికి నూతన బాటలు వేసేందుకు వస్తున్న తెలంగాణ డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డికి ఓరుగల్లు ప్రజలు వెల్ కమ్ చెబుతున్నారు. అయితే ఎంతో పెద్ద మనసున్న సీఎం సారూ.. ఉమ్మడి వరంగల్‌లో ఒకే ఒక్క ప్రతిపక్ష నేత ఎమ్మెల్యేగా ఉన్న జనగామపై కూడా ఓ చూపు చూడాలని ఇక్కడి జనం కోరుతున్నారు.

- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి



General News



# వెల్ కమ్ టూ.. రేవంత్

## ఓరుగల్లుకు నవోదయం

- రెండో రాజధానిగా అభివృద్ధికి శ్రీకారం
- వరం'ఘల్లు' వేదికగా ప్రజాపాలన విజయోత్సవం
- వరాలు కురిపించనున్న డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి
- అభివృద్ధికి నోచుకోని జనగామను జర మరువకండి సారు..!







**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** ఓరుగల్లు కాకతీయుల గడ్డ.. వీరుల అడ్డా.. అలాంటి అడ్డాపై కాంగ్రెస్ ప్రజాపాలనకు విజయోత్సవానికి వేదిక కానుంది. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదిన ఈ గడ్డకు కాంగ్రెస్ పాలకులు ప్రత్యేక స్థానం కల్పించేందుకు కంకనబద్దులు అయ్యారు. ఆ దిశగానే అడుగులు వేస్తున్నట్టు స్పష్టం అవుతోంది. ఈ క్రమంలోనే తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక కాళోజీ కళాక్షేత్రం ప్రజలకి అంకితం చేసేందుకు.. భద్రకాళి పాదాలకు నిత్యాభిషేకం చేసే చెరువు పరిసరాలకు కొత్త అందాలు దిద్దేందుకు.. వచ్చే అర్థ శతాబ్ది అవసరాలకు సరిపడేలా మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టేందుకు.. త్రినగరికి కంఠహారంలా ఇన్నర్ రింగ్ రోడ్డు.. మహా నగరాలను దగ్గర చేసేలా రెక్కలు విప్పుకొనున్న లోహ విహంగాల అడ్డాగా మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేసేందుకు.. నవ్య పట్టణానికి నూతన బాటలు వేసేందుకు వస్తున్న తెలంగాణ డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డికి ఓరుగల్లు ప్రజలు వెల్ కమ్ చెబుతున్నారు. అయితే ఎంతో పెద్ద మనసున్న సీఎం సారూ.. ఉమ్మడి వరంగల్‌లో ఒకే ఒక్క ప్రతిపక్ష నేత ఎమ్మెల్యేగా ఉన్న జనగామపై కూడా ఓ చూపు చూడాలని ఇక్కడి జనం కోరుతున్నారు.

### 'జన'గామను మరువకండి సారూ..

రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల్లో జనగామ ఓ చిన్న జిల్లా.. పోరాడి సాధించుకున్న ఈ జిల్లా పరిస్థితి 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్నట్టుగా తయారైంది. ఎన్నో ఉద్యమాలను ఊపిరి పోసిన ఈ ప్రాంతం నాటి నుంచి నేటి వరకు ప్రజలు సమస్యలతో సతమతమతూనే ఉన్నారు. జనగామ జిల్లా మారిన తర్వాత ఏరియా హాస్పిటల్ అప్ గ్రేడ్ అయి జిల్లా ఆస్పత్రిగా మారింది. కానీ ఇక్కడ సరైన వైద్య సేవలు అందడం లేదు. హాస్పిటల్‌లో సిటీ స్కానింగ్ లేదు. ఎంఆర్ఐ స్కానింగ్ పాడై 8 సంవత్సరాలైంది. ఈ సేవల కోసం రోగులు ప్రైవేట్ హాస్పిటళ్లకు పోవాలంటే డబ్బులు లెక్క ఇబ్బందులు పడుతున్నారు. ఇక జనగామ జిల్లా విద్య పరంగా కూడా వెనుకబాటుకు గురవుతోంది. ఐటీఐ కాలేజీలు, ప్రభుత్వ స్కిల్ సెంటర్ అవసరం ఉంది. జనగామ పీజీ కాలేజీలో పర్మినెంట్ స్టాఫ్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనగామ పీజీ కాలేజీ నిర్మాణం కోసం అదనపు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. చేనేత కార్మికులకు ఒక యారన్ డిపో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అలాగే జిల్లాలో పెండింగ్ కాల్వలు, సాగు నీటి ప్రాజెక్టులకూ నిధులు కెటాయించాల్సిన ఆవశ్యకత ఉంది. ఇక రవాణా విషయానికి వస్తే జిల్లాలో చాలా రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. వాటి మరమ్మతులు, కొత్త రోడ్లు వేయించేందుకు నిధుల అవసరం ఉంది. జనగామ నియోజకవర్గ పరిధిలో ఉన్న చేర్యాల రెవెన్యూ డివిజన్ డిమాండ్ ఎన్నికల ముందు నుంచి ఉంది. ఇవే కాక జిల్లాలోని సమస్యలను ఇక్కడి కాంగ్రెస్ నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లాలని స్థానికులు కోరుతున్నారు.

### అభివృద్ధి పనులు ఇవే

- రూ.90 కోట్లతో కాళోజి కళాక్షేత్రం ప్రారంభం
- రూ.12 లక్షలతో నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం
- రూ.8.30 కోట్లతో నయీమ్ నగర్ బ్రిడ్జి ప్రారంభం
- రూ.32.50 కోట్లతో మున్సిపల్ పరిపాలన భవనం శంఖుస్థాపన
- రూ.4,170 కోట్లతో అండర్ డ్రైనేజీ వ్యవస్థకు శంఖుస్థాపన
- రూ.28 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాలకు శంఖుస్థాపన



Local News



## యాదగిరి గుట్టలో నృత్య ప్రదర్శన

కార్తీక మాసం సందర్భంగా శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం యాదగిరి గుట్టలో శ్రీచంద్ర కళా నిలయం బచ్చన్నపేట, ఆలేరుకు చెందిన 32 విద్యార్థులు పేరిణి, ఆంధ్ర నాట్య నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి సత్కరించింది. కార్యక్రమంలో గురు పేరిణి సంతోష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. - మన చౌరాస్తా, బచ్చన్నపేట



### రెవిన్యూ డివిజన్ ఏర్పాటులో

# కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వీడాలి

### – సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల ప్రాంత నాలుగు మండలాలు చేర్యాల, కొమరవెల్లి, మద్దూర్, దూల్మిట్ట 53 గ్రామాలు, సుమారు రెండు లక్షల జనాభా గల చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా వెంటనే ప్రకటించాలని రెవిన్యూ డివిజన్ పట్ల కాంగ్రెస్ అనుసరిస్తున్న నిర్లక్ష్యం వైఖరిని విడనాడాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సోమవారం పాత బస్టాండ్ నుంచి అంగడి బజార్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ వద్ద నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ, చేర్యాల ప్రాంత ప్రజలు రెవిన్యూ డివిజన్ కోసం ఉద్యమించిందని గత ప్రభుత్వం రెవిన్యూ డివిజన్ అంశాన్ని నిర్లక్ష్యం చేసిందని ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి జనగామ సభలో మేం అధికారంలోకి వస్తే రెవెన్యూ డివిజన్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో ఉద్యమం చేస్తున్నప్పుడు చేర్యాల రెవిన్యూ డివిజన్ పోరాటానికి సంఘీభావం తెలిపారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నప్పటికీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాని జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరు ప్రతాపరెడ్డి గాని వీరంతా అధికారంలో ఉండి చేర్యాల రెవెన్యూ డివిజన్ ప్రకటించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అధికార కాంగ్రెస్ నాయకులతో జేఏసీ ఏర్పాటు చేసి రెవిన్యూ డివిజన్ ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులతో ఏర్పాటు చేసిన జెఎసిని మూసివేసి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి



రెవెన్యూ డివిజన్ ప్రాధాన్యతను ప్రజల ఆకాంక్షను వివరించి రెవెన్యూ డివిజన్ ప్రకటించేలా చేయాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసి చేర్యాల ప్రాంత అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఈ పోరాటంలో సిపిఎం పార్టీకి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్ చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్ కొమరవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్ చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, రేపాక కుమార్, మోకు ఇంద్రం, తేలు ఇస్తారు, మల్లేశం, బాలస్వామి, చక్రపాణి, తాడూరి భరత్, ప్రశాంత్ టౌన్ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, ప్రభాకర్, మల్లేశం, ఇప్పకాయల శోభ తదితరులు పాల్గొన్నారు.



### అవైలబుల్ స్కీం బకాయిలను

# విడుదల చేయాలి

**జనగామ, జనగామ :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయ ఏవో మన్సూరికి వినతి పత్రం అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహాకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19 వేల మంది, గిరిజన పిల్లలు 6 వేలమంది మొత్తం 25 వేల మంది చదువుకుంటున్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రూ.175 కోట్లు చెల్లించడం లేదన్నారు. దీంతో దళిత, గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం 8 నెలలు చెల్లించలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవడంతో పేద విద్యార్థుల తమ చదువులు నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద బకాయి పడ్డ రూ.175 కోట్లను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షణ ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకలు సుమ, ఆర్య, శ్రీనాథ్ పాల్గొన్నారు.



## ఐఎంఏ అధ్యక్షుడికి సన్మానం

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల ప్రాంతానికి చెందిన డాక్టర్ కర్రోళ్ల ప్రభాకర్ ఇటీవల అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో వైద్యరంగంలో సేవలు అందిస్తున్న డాక్టర్ ప్రభాకర్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పూల మాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో చేర్యాల సంఘ కాపరి పి.ప్రభుదాస్, గురుబ్రహ్మ అవార్డు గ్రహీత పాకాల క్రిస్టోఫర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గడిపే బాల నరసయ్య, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కర్రోల్ల నవజీవన్, బీఆర్ఎస్ చేర్యాల మండలం ప్రధాన కార్యదర్శి కోతి దాసు, నాయకులు జాన్ బాబు, ప్రశాంత్ ఉన్నారు.

## జనగామలో కవి సమ్మేళనం

**జనగామ , మన చౌరాస్తా :** జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో దేవరుప్పుల సామాజిక కవి, రచయిత అంకాల సోమయ్య తన కవితా గానం ద్వారా ప్రశంసలు అందుకున్నారు. ఆయనను ఘనంగా సన్మానించిన జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్,ఎడవెల్లి కృష్ణారెడ్డి ఆయన సాహితీ కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో కవులు సోమనరసింహాచారి, గుడికందుల కృష్ణ, పెట్లోజు సోమేశ్వర చారి పాల్గొన్నారు.



# పుష్ప.. నేషనల్ కాదు.. ఇంటర్నేషనల్




**మన చౌరాస్తా, సినిమా :** బన్నీ ఫ్యాన్స్ తో పాటు.. పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూసిన 'పుష్ప 2' ట్రైలర్ వచ్చేసింది. రావడం రావడంతోనే పాత రికార్డుల బూజు దులిపేసింది. పుష్ప స్థాయి నేషనల్ కాదు.. ఇంటర్నేషనల్ అంటూ ఫ్యాన్స్ అంచనాలు అందుకునేలా ఉంది పుష్ప-2 ట్రైలర్. పాట్నా వేదికగా రిలీజ్ అయిన పుష్ప- 2 ట్రైలర్.. యూట్యూబ్లో రికార్డులు సృష్టిస్తోంది. కోట్ల వ్యూస్తో రికార్డుల దిశగా దూసుకుపోతోంది. ట్రైలర్తోనే కాదు.. భారీ ఈవెంట్తోనూ బిహార్లో చరిత్ర సృష్టించింది.. పుష్ప మూవీ యూనిట్. సౌత్ సినిమా అంటే సాధారణంగా హైదరాబాద్లోనే గ్రాండ్ ఈవెంట్స్ ఉంటాయి. ఒక వేళ నార్త్ మీద సీరియస్గా ఫోకస్ చేస్తే ముంబైలో ఈవెంట్ చేస్తారు. రాజమౌళి కూడా తన గత చిత్రాల విషయంలో ఇదే ఫార్ములాను ఫాలో అయ్యారు. కానీ ఈ రూల్ను బ్రేక్ చేస్తూ కొత్త ట్రెండ్ సెట్ చేశారు అల్లు అర్జున్. ఎంటర్టైన్మెంట్ ఫీల్డ్కు ఏ మాత్రం సంబంధం లేని పాట్నాలో పుష్ప -2 ఫస్ట్ ఈవెంట్ను నిర్వహించింది టీమ్. బన్నీ తీసుకున్న నిర్ణయానికి బిహారీల నుంచి మంచి భారీ స్పందన వచ్చింది. నార్త్లో పెద్దగా అంచనాలు లేని ఈ ఈవెంట్ను.. అంచనాలకు అందని రేంజ్లో సక్సెస్ చేసి చూపించారు ఫ్యాన్స్. రెండు లక్షలకు పైగా అభిమానులు పుష్ప- 2 ఈవెంట్కు వచ్చారంటేనే నార్త్లో పుష్పరాజ్ క్రేజ్ ఏ రేంజ్లో ఉందో అర్థం చేసుకోవచ్చు. బీహార్లో ఈవెంట్ను ఏర్పాటు చేయటం వెనుక రీజనేంటో కూడా రివీల్ చేశారు..అల్లు అర్జున్. పుష్ప ఫస్ట్ పార్ట్ను కోవిడ్ కష్టాల్లోనూ బిహార్ ఆడియన్స్ ఎంతగానో ఆదరించారు. అందుకే ఆ కృతజ్ఞతతోనే పుష్ప-2 తొలి ఈవెంట్ను పాట్నాలో ఏర్పాటు చేశామన్నారు. గాంధీ మైదానంలో జాతర సెట్లో ఏర్పాటు చేసిన ఈవెంట్.. ఇండియన్ సినిమా హిస్టరీలో ట్రెండ్ సెట్టర్ అయ్యింది. బిహార్ చరిత్రలో ఇదే అతిపెద్ద మూవీ ఈవెంట్. 900 మంది పోలీసులతో పాటు 300 మంది ప్రైవేట్ సెక్యూరిటీతో బిహార్ కార్యక్రమానికి భద్రత కల్పించింది.. బిహార్ ప్రభుత్వం. ట్రైలర్ లాంచ్ ఈవెంట్కు చీఫ్ గెస్ట్గా హాజరయ్యారు.. బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్కుమార్ సిన్హా . "పుష్ప' ఎప్పుడూ తగ్గడు.. కానీ మీ ప్రేమ కోసం తగ్గుతాడు" అంటూ ఫ్యాన్స్లో జోష్ నింపారు అల్లు అర్జున్. అభిమానుల కోరిక మేరకు 'పుష్ప 2'లోని హిందీ వెర్షన్ డైలాగ్ చెప్పి అలరించారు. అభిమానుల ఊహలకు మించి.. పుష్ప-2 మూవీ ఉంటుందన్నారు.. హీరోయిన్ రష్మిక ఇంతమంది అభిమానులు పుష్ప ప్రపంచంలోకి రావడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. బన్నీ సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. బాక్సాఫీస్ వద్ద ఏ రేంజ్ లో హిట్గా నిలిచిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నార్త్ బెల్ట్ లో సైతం పుష్ప ది రైజ్ కలెక్షన్ల విషయంలో సంచలనాలను సృష్టించింది. దీంతో సీక్వెల్గా తెరకెక్కిన పుష్ప ది రూల్పై..భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగా భారీ బడ్జెట్తో పార్ట్-2ను రూపొందించారు..మేకర్స్. ఈ సినిమాను నెవ్వర్ బిఫోర్ రేంజ్లో డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.